# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- అన్ని వర్గాల సంక్షేమానికి కృషి
- ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్




ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మణికొండ, అక్టోబర్ 31: రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలను చేశామని, చేసిన అభివృద్ధి మీ కళ్లముందే ఉంది...అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్ పార్టీకి ఓటువేయాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ ల్యాంకో హిల్స్‌లో బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని బీఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నేత కొంతం లక్ష్మణ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దాదాపు నాలుగు వేల ఓట్లు ఉన్న మణికొండ ల్యాంకోహిల్స్ గేటెడ్ కమ్యూనిటీ కుటుంబాలు పూర్తిగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కే సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజల్లో ఉండే నాయకుడిని ఎప్పుడు తమ గుండెల్లో ఉంచుకుంటారన్నారు. మూడు దఫాలుగా ఎమ్మెల్యేగా ధనిక, బీద అని తేడా లేకుండా అందరికీ అందుబాటులో ఉంటూ సేవలందించినట్లు వివరించారు. రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా సేవ చేసుకుంటానన్నారు. ప్రజలు తమ పూర్తి మద్దతు బీఆర్‌ఎస్ పార్టీకి అందించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ల్యాంకోహిల్స్ వాసులు పలు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు విన్నవించారు. కాంగ్రెస్, బీజేపీ లాంటి పార్టీలపై ప్రజల్లో విశ్వాసం లేదని, అభివృద్ధికి చిరునామాగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందన్న నమ్మకం ల్యాంకోహిల్స్ వాసులు విశ్వసిస్తారని అసోసియేషన్ అధ్యక్షుడు సీఎస్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ల్యాంకో హిల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సి.ఎస్.రెడ్డి, ప్రధాన కార్యదర్శి భాస్కర్, మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్, మణికొండ మున్సిపల్ బీఆర్‌ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మణికొండ మున్సిపల్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు, ఆల్ కాలనీస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ,నాయకులు, కార్యకర్తలు,ల్యాంకోహిల్స్ నివాసితులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌కు ప్రజల మద్దతు**

మైలార్‌దేవ్‌పల్లి అక్టోబర్ 31: బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజల మద్దతు, ఆశీర్వాదం ఉన్నాయని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. అన్ని వర్గాల ప్రజల సహకారంతో బీఆర్‌ఎస్ రాజకీయ శక్తిగా రూపుదిద్దుకుందన్నారు. మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఆటో యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయనను శాలువాలు, పూలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ ఆటో యూనియన్ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించామన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి విజన్ లేదని అయినా కూడా ఆ పార్టీని ప్రజలు ఎన్నడో తిరస్కరించారన్నారు. స్వయంగా కాంగ్రెస్ నాయకులే రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిపై టికెట్ల విషయంపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులను చూసి ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తమ ప్రాంతంలో కలిసికట్టుగా ముమ్మరంగా ఇంటింటి ప్రచారాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు ప్రేమ్‌గౌడ్, ఆటో యూనియన్ నాయకులు, సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఇంటింటికీ ప్రచారం..**

బండ్లగూడ: ప్రజలందరూ బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పీరంచెరువు గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. అన్ని బస్తీలలో రోడ్లు, డ్రైనేజీ పనులతో పాటు తాగునీటి సమస్యలను పరిష్కరించారని తెలిపారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్పొరేటర్ మాలతి నాగరాజు, అస్లాంబిన్ అబ్దుల్లా, సురేశ్‌గౌడ్, మల్లేశ్‌యాదవ్, కాట సాయిబాబాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు మద్దతు ప్రకటిస్తున్న ఆటో యూనియన్ నాయకులు

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 31 : ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని శంషాబాద్ ఏసీపీ రాంచందర్‌రావు సూచించారు. మంగళవారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇందిరానగర్ దొడ్డి నుంచి తొండుపల్లి జాతీ రహదారి వరకు ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రాంచందర్‌రావు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. రూరల్ స్టేషన్ సీఐ నరేందర్‌కుమార్, ఎస్సై రాజ్‌కుమార్,సీఐఎస్‌ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలు సద్వినియోగంచేసుకోవాలి



శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 31 : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హమీదుల్లానగర్ గ్రామ సర్పంచ్ వట్టెల సతీశ్‌యాదవ్ సూచించారు. మంగళవారం మండలంలోని హమీదుల్లానగర్ గ్రామంలో షరీఫ్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా మహ్మద్ మహబూబ్ సాహెబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, మహ్మద్‌ఫాసిఉద్దీన్, , మహ్మద్ రజాక్, మహ్మద్ సల్మాన్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




వైద్య పరీక్షలు చేయించుకుంటున్న శ్రవణ్

బండ్లగూడ, అక్టోబర్ 31 : మన్నా హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లోని ఆదర్శ విద్యాలయ హైస్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మన్నా మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ ఎర్నెస్ట్ కొమానపల్లి జయంతి సందర్భంగా మన్నా హెల్త్ కేర్ నిర్వాహకులు డాక్టర్ నరేశ్, రోజ్ లిన్ దంపతుల ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరం జరిగింది. పరిసర బస్తీలకు చెందిన 120మందికి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ నరేశ్, సిస్టర్ రోజ్‌లిన్, డాక్టర్ రోజా, సిస్టర్ కళావతి, వేణుగోపాల్, జగదీశ్, జయప్రకాశ్, నిస్సి, బ్లెస్సీ, ఆదర్శ విద్యాలయ హైస్కూల్‌కు చెందిన రాంబాబు యాదవ్, ప్రిన్సిపాల్ గిరిజాదేవి, వైస్ ప్రిన్సిపాల్ అఫ్సర్ షాహీన్, నమ్రత పాల్గొన్నారు.

## సన్మానం



టీఎస్‌ఆర్టీసీ మెహిదీపట్నం డిపోలో పనిచేసి పదవీ విరమణ పొందిన కోటేశ్వర్‌రెడ్డి దంపతులను శాంతినగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. 38 ఏళ్ల పాటు వివిధ విభాగంలో పనిచేసిన కోటేశ్వర్‌రెడ్డి మంగళవారం పదవీ విరమణ పొందారు. దీంతో కాలనీ అసోసియేషన్ సభ్యులు నాగేశ్, అమర్‌సింగ్, మనోహర్, శ్రీనివాస్, వేణు, నరసింహగౌడ్, తదితరులు వారిని సన్మానించి అభినందనలు తెలిపారు. –బండ్లగూడ, అక్టోబర్31

## కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి హేయమైన చర్య

మణికొండ, అక్టోబర్ 31 : ఎంపీ దుబ్బాక బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు పథకం ప్రకారం హత్యాయత్నం చేయడం హేయమైన చర్య అని మణికొండ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీ ఇన్‌చార్జి తలారి మల్లేశ్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం అహర్నిశలు శక్తివంచనలేకుండా పనిచేస్తూ ప్రజల ఆశీస్సులను పొందుతూ ముందుకు సాగుతుండగా..చేతకాని కాంగ్రెస్ రాజకీయ గుండాలు ప్రజల మనిషిగా గుర్తింపు ఉన్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కుట్రపూరితంగా హత్యాయత్నం చేయించారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దుర్మార్గపు చర్యలకు పునాది అని అన్నారు. దమ్ముంటే ఎన్నికల్లో గెలిచి సత్తాచాటాలే తప్ప..ప్రజల్లో ఆదరణ కరువు కావడం జీర్ణించుకోలేని అసమర్థులని హెచ్చరించారు. ఇందుకు బాధ్యులైన వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ దుర్మార్గాలను ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ రామకృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు, బీఆర్‌ఎస్ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు లక్ష్మీశ్రీ, ఆల్‌కాలనీస్ సమాఖ్య అధ్యక్షుడు సీతారాం దూళిపాళ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ నేతలు

## వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివి

వ్యవసాయ యూనివర్సిటీ , అక్టోబర్ 31 : సమైక్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం రాజేంద్రనగర్ ప్రొ. జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణలో రిజిస్ట్రార్ డా. వెంకటరమణ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. మనం ఎంచుకున్న రంగ అభివృద్ధికి నిరంతర సేవ చేసి మంచి ఫలితాలు పొందినప్పుడే మన కల సార్థకం అవుతుందన్నారు. అంతకు ముందు వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

**ఉద్యాన కళాశాలలో..**

ప్రొఫెసర్ కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన కళాశాలలో పదవ జాతీయ ఐక్యతా, ఖాదీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల డీన్ ప్రశాంత్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయికృష్ణ నిఖిల్, అశ్విని కుమార్, ,నిరోష, హర్షిత, శ్రీనివాసులు పాల్గొన్నారు.